# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 13-11-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేవారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

2. **విశాఖపట్నం వేదికగా రేపటి నుంచి భారత పరిశ్రమల సమాఖ్య-సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగనుంది.**

3. **రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.**

4. **రాష్ట్రంలో 30 సీసీఐ కేంద్రాల ద్వారా రైతుల నుంచి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకురాలు ఎం.విజయసునీత వెల్లడించారు.**

===========================

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఇండియా-యూరప్ బిజినెస్ సమావేశంలో ఈరోజు ఆయన పాల్గొని మాట్లాడుతూ... సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకుంటున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో పోర్టులతో పాటు రైల్వే అనుసంధానానికి చర్యలు తీసుకుంటున్నామని రవాణా రంగంలో పెద్దఎత్తున పోర్టులు నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్.. 33 సెకన్లు

---------------------------

నౌకాదళ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖపట్నంలో సిఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని తూర్పు నావికా దళ కమాండింగ్ ఇన్ ఛీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై సంజయ్ భల్లా ముఖ్యమంత్రికి వివరించారు. భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, విశాఖపట్నం అనేక ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కానుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వానికి తూర్పు నావికాదళం

సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి కోరారు.

---------------------------

విశాఖపట్నం వేదికగా రేపటి నుంచి భారత పరిశ్రమల సమాఖ్య–సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగనుంది. 2 రోజుల ఈ సదస్సులో 48 కీలక సమావేశాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో 9.76లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం 410 ఒప్పందాలు చేసుకోనుంది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, హ్యాకథాన్, బిజినెస్ టు బిజినెస్–బీటుబీ, బిజినెస్ టు గవర్నమెంట్–బీటుజీ సమావేశాలు జరగనున్నాయి. భాగస్వామ్య సదస్సులో తొలిరోజు ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఏపీ పెవిలియన్‌కు ముఖ్యమంత్రి రేపు ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఏఐ ఫర్ వికసిత్ భారత్ సెషన్‌లో ప్రసంగిస్తారు. సదస్సు నుంచే ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను ప్రారంభిస్తారు. సాయంత్రం విశాఖపట్నంలో లులూ మాల్‌కు శంకుస్థాపన చేయటంతో పాటు పలు కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

---------------------------

విశాఖపట్నంలో రేపటి నుంచి జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య – సీఐఐ భాగస్వామ్య సదస్సులో అనేక బహుళ జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయని భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. సీఐఐ సదస్సు సందర్భంగా విశాఖ నగరంలోని రుషికొండ బీచ్‌లో రూపొందించిన సీఐఐ సదస్సు సైకత శిల్పాన్ని ఆయన ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ సదస్సుతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రానున్నాయని చెప్పారు.

---------------------------

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరులోని సాలూరు మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధాన్యం సేకరణలో పారదర్శకత, సమయపాలన, రైతులకు తగిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల వ్యవధిలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 30 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో 30 కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్రాల ద్వారా రైతుల నుంచి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకురాలు ఎం.విజయసునీత తెలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె నిన్న సందర్శించి పత్తిలో తేమ, నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, పత్తిని విక్రయించేందుకు రైతులు తొలుత రైతు సేవా కేంద్రాల్లో కపాస్ కిసాన్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం నిర్దేశించిన రోజున సంబంధిత కేంద్రానికి పత్తిని తరలించాలని సూచించారు.

---------------------------

ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థి మనోభావాలను దెబ్బతీయడం సరికాదని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన యాంటీ–ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ఈరోజు పాల్గొని విద్యార్థులకు అవహగాన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా వచ్చిన విద్యార్థులను భయపెట్టకుండా, స్నేహపూర్వకంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి సీనియర్ విద్యార్థిపై ఉందని అన్నారు. ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొంటూ,

వాయిస్ 30 సెకన్లు

---------------------------

జనగణన 2027కు ముందస్తు ప్రణాళికలో భాగంగా సన్నాహక –గణనను నిర్వహిస్తున్నామని జనాభా గణన డైరెక్టర్ జె. నివాస్ అన్నారు. జనగణన ప్రీ–టెస్ట్‌లో భాగంగా, ప్రకాశం జిల్లా పొదిలి నగర పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న మొదటి దశ గణనను ఆయన నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో నిర్వహించిన సమావేశంలో నివాస్ మాట్లాడుతూ, సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన గృహ స్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీరు, మురుగునీటి పారుదల, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలపై మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరించాలని తెలిపారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.

---------------------------

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరులో ముఖ్యమంత్రి సహాయని నిధి చెక్కులను మంత్రి ఈ రోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సహాయనిధి నుండి మంజూరైన లక్షా 69 వేల 979 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని చెప్పారు. ప్రజలకు తక్షణ ఆర్థిక తోడ్పాటును అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు.

=====================